

తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపనచేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, చిత్రంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మూసాపేట్ చైతన్య బస్తీలో తాగునీటి పైపులైన్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కలుషిత తాగునీటి సరఫరా వల్ల స్థానికులు పడుతున్న ఇబ్బందులను మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.35 లక్షలతో పనులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో అంబటి శ్రీను, జిల్లా గోపాల్, తుకారం, విష్ణు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై కేసు పెట్టడం దుర్మార్గం

సర్కారుపై బీఆర్ఎస్ నాయకుల విమర్శ

హైదర్‌నగర్, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధితో హైదరాబాద్ మహానగరాన్ని అగ్రగామిగా నిలిపిన మాజీ మంత్రి కేటీఆర్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌లో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి ఏ ముఖ్యమంత్రి ఏర్పాటు చేయలేనటువంటి ఈ ఫార్ములా కార్ రేస్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చి ప్రభుత్వానికి రూ.700కోట్ల ఆదాయం చేకూర్చినందుకు కేటీఆర్‌పై కేసునమోదు చేశారా అని ప్రశ్నించారు.

ఇది డైవర్షన్ పాలిటిక్స్

హైదర్‌నగర్, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): మాజీమంత్రిపై కేసులు నమోదు చేయడాన్ని మాజీ కార్పొరేటర్ రంగారావు ఖండించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే రేవంత్ సర్కార్ ఈ విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.



గ్యార్వీషరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

ఘనంగా గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు

హైదర్‌నగర్,డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): గ్యార్వీ పండుగను పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఈద్గాలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కూన సత్యంగౌడ్, ప్రసాద్, వాసు, నవీన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నవాజ్, సయ్యద్, రెహ్మాన్, సుల్తాన్, అబ్దుల్, కలీల్, అలహాబక్ష, ముస్తఫా, షఫీ. సోయల్ పాల్గొన్నారు.



కాలనీ వాసుల సమక్షంలోనే సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహా బేగం

మా కాలనీ సమస్యలను పరిష్కరించండి

అల్లాపూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని శ్రీ వివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సభ్యులు శుక్రవారం కార్పొరేటర్ సబీహా బేగంను కలిశారు. తమ కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్‌తో విన్నవించుకు న్నారు. గత కొన్నాళ్లుగా నీటి సరఫరా తగినంతగా లేదని, వెలగని విద్యుద్దీపాలు, స్తంభాల కొరత, రోడ్లపై సఫాయి సరిగ్గా లేదని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వివిధ శాఖలతో మాట్లాడిన కార్పొరేటర్ మొదట జలమండలి మేనేజర్‌ను సంప్రదించి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ వివేకానంద కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, వామనమూర్తి పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ ముఖ్య నాయకులతో సమావేశమైన తమ్మినేని ప్రవీణ్ కుమార్

వసూళ్లకు పాల్పడే వారిపై చర్యలు తప్పవు

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్‌కుమార్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని ఎవరైనా అక్రమ వసూళ్లు, దౌర్జన్యాలు, అరాచకాలకు పాల్పడితే అటువంటి వారిపై జీహెచ్ఎంసీ కార్యాలయం లేదా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయవచ్చని ఆ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈమేరకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో డివిజన్ ముఖ్యనాయకులతో సమావేశమయ్యారు. అక్రమ వసూళ్ల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు రావడమేకాదు.. ప్రజలు ఇబ్బందుల పడుతున్నారన్నారు. సెటిల్‌మెంట్స్ పేరుతో వసూళ్లకు పాల్పడితే పార్టీ పరంగా చర్యలు తీసుకోవడమే కాదు.. బాధితుల తరఫున మేము కూడా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డి రంగస్వామి, మహిళా డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, ఉపాధ్యక్షులు పొడుగు అప్పారావు, సాయితేజ, సుధాకర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సార్లూ.. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించరూ?

- ఇప్పటికే హైదర్‌నగర్ వద్ద రోడ్డు దాటుతూ 11 మంది మృత్యువాత
- జాతీయ రహదారిపై ఇబ్బందులు పడుతున్న పాదచారులు
- పట్టించుకోని అధికారులు



ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం ఇదే

హైదర్‌నగర్, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం పెరుగుతున్న రద్దీతో రోడ్డు దాటాలంటే పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిని అధిగమించేందుకు పాదచారుల కోసం ప్రభుత్వం ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కూకట్‌పల్లి జాతీయ రహదారిపై హైదర్‌నగర్ వద్ద కూడా ఇదే సమస్య ఉండటంతో స్థానికుల ఫిర్యాదుతో ప్రభుత్వం నిర్మాణానికి ముందుకొచ్చింది. కానీ ఆ ప్రాంతంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రణాళికలను ప్రభుత్వానికి అందజేసినప్పటికీ అది ఏళ్ల తరబడి కార్యరూపం దాల్చడం లేదు. ఇక్కడ నిర్మాణం చేపట్టాలని అందరిలో ఉన్నప్పటికీ స్థల సేకరణలో చిన్నపాటి ఇబ్బందులు నెలకొన్నాయి. కొందరి దుకాణాల ముందు ఈ బ్రిడ్జి ఏర్పాటు అవడంతో తమ వ్యాపార సముదాయానికి ఇబ్బంది అవుతుందని మరికొందరు అభ్యంతరాలు తెలిపినట్లు తెలుస్తోంది. కానీ వీటన్నింటిని అధిగమించి ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిర్మాణం చేయాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. హైదర్‌నగర్ వద్ద రోడ్డు దాటుతుండగా ఇప్పటికే 11మంది వరకు పాదచారులు ప్రాణాలు కోల్పోయారు. హైదర్‌నగర్ గ్రామంతో పాటు రోడ్డుకు ఇరువైపులా పదుల సంఖ్యలో ఉన్న కాలనీలకు నగరంలోని పలు ప్రాంతాలకు, ఆఫీసులకు వెళ్లేందుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న బస్టాప్ వద్దకి చేరుకునేందుకు ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుంది. వృద్ధులు, యువకులు, పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులు బస్టాప్ వద్దకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. జాతీయ రహదారి కావడంతో లక్షల్లో వాహనాలు ఆ మార్గంలో తిరుగుతూ ఉండటంతో రోడ్డు దాటటం వారికి తలకు మించిన భారంగా మారుతోంది. ఇక్కడ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని హైదర్‌నగర్ ప్రజలు పదుల సంఖ్యలో వినతులు కోరినా నిర్మాణం చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేశాం



హైదర్‌నగర్ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ఇక్కడ మెట్రో నిర్మాణ సమయంలో బస్టాప్ సైతం తొలగించడంతో పాటు పలుమార్లు ఆర్టీసీ అధికారులను సంప్రదించి బస్టాప్ ఏర్పాటు చేశాం. గతంలో మేము బ్రిడ్జి నిర్మాణానికి స్థలాన్ని కూడా ఎంపిక చేశాం. అధికారుల అలసత్వంతో నిధులు మంజూరు కాలేదు. ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించి నిర్మాణం పూర్తిచేస్తాం.

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి అభివృద్ధికి రూ.1,606 కోట్లు

- సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



మీడియాతో మాట్లాడుతున్న ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): తనకు నియోజకవర్గ అభివృద్ధి మీద తప్పా మరే అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని, పైరవీల గురించి తానేప్పుడు ఏ ముఖ్యమంత్రి వద్దకు ఒక్క కాగితం కూడా తీసుకుపోలేదని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి రూ.1606 కోట్లు నిధులు కేటాయించారని, ఆయనకు నియోజకవర్గ ప్రజలు, తన తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని గాంధీ తెలిపారు.

- మల్టీ లెవెల్ ఫ్లై ఓవర్/గ్రేడ్ సపరేటర్స్ ఖాజాగూడ, ట్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్ మూడు జంక్షన్స్‌కు రూ.837 కోట్లు, రూ.39 కోట్లతో సీపీ సైబరాబాద్ కార్యాలయం నుంచి గచ్చిబౌలి జంక్షన్ వరకు 215 అడుగుల రోడ్డు విస్తీర్ణ పనులు.
- రూ.31కోట్లతో అంజయ్యనగర్ నుండి రాంకీటవర్స్ వరకు 150 అడుగుల వరకు రోడ్డు విస్తీర్ణ, అభివృద్ధి పనులు.
- రూ.45 కోట్లతో ఎస్‌హెచ్ 65నుండి అమీన్‌పూర్ వరకు 150 అడుగుల రోడ్డు విస్తీర్ణ, రూ.530 కోట్లతో మియాపూర్ చౌరస్తా నుండి ఆల్విన్‌కాలనీ చౌరస్తా వరకు ఆరులైన్ల బై డైరెక్షనల్ ఫ్లైఓవర్, లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వరకు మూడు లైన్ యూని డైరెక్షనల్ అండర్ పాస్ నిర్మాణ పనులు.
- 124 కోట్లతో శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్‌లో ఆర్‌ఓబీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా ప్రగతినగర్ నుండి జేఎన్‌టీయూ వరకు, ఉషాముళ్లపూడి రోడ్డు విస్తీర్ణ, అభివృద్ధికోసం మరో రూ.1000 కోట్లు కేటాయించాలని సీఎంను కోరినట్లు ఆయన తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.15, వంకాయ రూ.31, బెండకాయ రూ.45, పచ్చిమిర్చి రూ.28, బజ్జి మిర్చి రూ.20, కాకరకాయ రూ.31, బీరకాయ రూ.55, క్యాబేజీ రూ.22, బీన్స్ రూ.52, క్యారెట్ రూ.28, గోబిపువ్వు రూ.30, దొండకాయ రూ.47, చిక్కుడుకాయ రూ.53, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.40, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.27, కీర రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.22, కంద రూ.45, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.40, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.80 పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, కాకరకాయ రూ.60.

రేపు నీటి సరఫరా ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రిజర్వాయర్ పరిధిలోని 800 ఎంఎం డయా పైపులైను మరమ్మతుల కారణంగా ఆదివారం జరగవలసిన నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని జలమండలి గాయత్రినగర్ సెక్షన్ మేనేజర్ అన్వేశ్ కుమార్ తెలిపారు. ఈ పరిధిలోని అల్లాపూర్ ఓల్డ్ అండ్ న్యూ, సెంట్రల్ అల్లాపూర్, శివబస్తీ, అజీజ్ నగర్, మెహ్రాజ్ నగర్, పద్మావతినగర్, గాయత్రినగర్, తులసి నగర్, వివేకానంద నగర్, పర్వత్ నగర్ ప్రాంతాల్లో మొత్తం 7,500 మంది వినియోగదారులకు సరఫరా ఉండదని అన్నారు. మోతీనగర్ సెక్షన్ పరిధిలోని రామారావు నగర్, హరినగర్, శివాజినగర్, ఆర్కే సొసైటీ, రాణాప్రతాప్ నగర్, గణేష్ నగర్ ప్రాంతాల్లో మొత్తం 2,000 మంది వినియోగదారులకు ఆదివారం సరఫరా జరగదని అధికారి సూచించారు.

మూసాపేట్ సర్కిల్‌లో డీఈఈలకు డివిజన్ల కేటాయింపు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి) : మూసాపేట్ సర్కిల్‌లో ఇంజనీరింగ్ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఈఈ వనమల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఏఈలు, ఏఈఈలు, డీఈఈలతో సమావేశమై సర్కిల్ పరిధిలో జరుగుతున్న పనుల గురించి చర్చించారు. చందానగర్ సర్కిల్ నుంచి బదిలీపై వచ్చిన స్రవంతి డీఈఈకి మూసాపేట్, ఫతేనగర్ డివిజన్లు, శంకర్ డీఈఈకి కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, అల్లాపూర్ డివిజన్లు కేటాయించారు. కొత్తగా విధుల్లో చేరిన ఏఈఈలతో సమన్వయంగా పనులు చేసుకోవాలని, అలాగే కొత్తగా డీఈఈలు బాధ్యతలు చేపట్టిన వారికి కూడా క్షేత్రస్థాయిలో ఏఈలు, ఏఈఈలు సహకరించాలని సూచించారు. మీ పరిధిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎస్టిమేషన్లు తయారు చేసుకొని సిద్ధంగా ఉండాలన్నారు.

ఒకరనుకొని మరొకరిని చితక బాదారు..



గాయపడిన గాలి వరప్రసాద్

హైదర్‌నగర్, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): తన భార్యను వేధిస్తున్న ఓ వ్యక్తిని వెతుక్కుంటూ వచ్చి మరో వ్యక్తిపై దాడిచేసిన ఘటనలో ఓ యువకుడు గాయపడ్డాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ ధర్మారెడ్డి కాలనీలోని ఓ హాస్టల్‌లో కడపకు చెందిన గాలి వరప్రసాద్ అనే వ్యక్తి ఉంటున్నాడు. బుధవారం అర్ధరాత్రి ఓ యువతి, ముగ్గురు వ్యక్తులు ధర్మారెడ్డి కాలనీలోని హాస్టళ్లలో వెతుకుతూ గాలి వరప్రసాద్ ఉన్న హాస్టల్ వద్దకు వచ్చారు. ఇక్కడ వరప్రసాద్ ఎవరైనా ఉన్నారా అని హాస్టల్ నిర్వాహకులను ప్రశ్నించగా వారు గాలి వరప్రసాద్‌కు సమాచారం ఇచ్చి కిందకు పిలిచారు. వరప్రసాద్ బయటకు రాగానే ఆ ముగ్గురు అతడిపై పిడుగుద్దులు గుద్దుతూ బెల్ట్‌తో దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వారిని విచారించారు. దాడి చేసిన వ్యక్తులు వేరొక వరప్రసాద్ కోసం వచ్చి తప్పుగా గాలి వరప్రసాద్‌పై దాడిచేసినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదుమేరకు దాడిచేసిన అదిల్, పుష్ప, సుమంత్‌లుగా గుర్తించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



వాలీబాల్ ఆడుతున్న క్రీడా కారులు

రమ్యగ్రౌండ్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో మూడు రోజులపాటు నిర్వహించనున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను శుక్రవారం రాత్రి నిర్వాహకులు ప్రారంభించారు. మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలను పురస్కరించుకొని టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 30 టీమ్స్ ఆడతాయని, దీన్ని లాంఛనంగా స్వచ్ఛ భారత్ కమిటీ సభ్యులు శ్రీకర్‌రావు టాస్‌వేసి ప్రారంభించారు. ఈనెల 22న విజేతలకు ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేల చొప్పున నగదుతో పాటు ట్రోఫీలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అభియాన్ సభ్యులు గోపి, వినోద్, గురుప్రసాద్, రవి, సన్నీ, పవన్, చిన్నా, శ్రీనివాస్, రేవతి, శిరీష, సుధారవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక నేరానికి పాల్పడిన ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పెట్టిన పెట్టుబడికి అధిక మొత్తంలో లాభాలను ఇస్తామని నమ్మించి మోసం చేసిన ఘటనలో ఇద్దరిని సైబరాబాద్ ఈఓడబ్ల్యు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. గాయత్రీ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపేరుతో కొండాపూర్‌కు చెందిన మాగులూరి చంద్రారెడ్డి, మాగులూరి అరుణ కలిసి తమ కంపెనీలో పెట్టుబడి పెడితే అధిక మొత్తంలో లాభాలు వస్తాయంటూ నమ్మించారు. సుమారు 9 మంది నుంచి రూ.3.1 కోట్లను వసూలు చేశారు. పెట్టుబడి గా వసూలు చేసిన డబ్బుతో గాయత్రీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ పేరుతో సంగారెడ్డి జిల్లా సదాశివపేట్‌లో ఓపెన్ ప్లాటను అభివృద్ధి చేస్తామని చెప్పారు. సుమారు 102 ఎకరాల్లో వెంచర్‌ను అభివృద్ధి చేస్తున్నామని, అందులో కొనుగోలు చేసిన వారికి లాభాలు వచ్చేలా చేయడంతో పాటు అధిక ధర చెల్లించి తామే ప్లాట్లను కొనుగోలు చేస్తామని నమ్మించారు. ఇలా వారిని నమ్మిన వారికి ఒప్పంద పత్రాలతో పాటు సేల్ డీడ్స్, పోస్ట్ డేటెడ్ చెక్స్, నగదు చెల్లించిన రసీదులను ఇచ్చారు.

పెట్టుబడి పెట్టిన కొంతమందికి 1600 గజాలను రూ.1.60 లక్షలకు విక్రయించారు. ఆ తర్వాత ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వకపోవడంతో బాధితుల్లో ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నిజాంపేటకు చెందిన జొన్నాల శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ ఈఓడబ్ల్యు పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మోసానికి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేశామని, వారిపై సెక్షన్ 316(2), 318(4) బీఎన్ఎస్, సెక్షన్ 5 తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ -1999 ప్రకారం కేసు నమోదు చేశామని సైబరాబాద్ ఈఓడబ్ల్యు పోలీసులు తెలిపారు.



ట్రోఫీ ప్రదానం చేసిన గోపీచంద్

పాడెల్ సిరీస్ విజేత అదిత్-ఫెర్నాండస్ జోడీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఫ్లైప్లే పాడెల్ సిరీస్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను అదిత్ పటేల్-జోహాన్ ఫెర్నాండస్ జోడీ కైవసం చేసుకుంది. గచ్చిబౌలిలోని గోపీచంద్ అకాడమీలో జరిగిన ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెంది న 150 మందికి పైగా ప్లేయర్లు పాల్గొన్నారు. ఓపెన్ డబుల్స్ టైటిల్‌ను అదిల్-రిషి రెడ్డి ద్వయం గెలుపొందింది. జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ గురుకుల్ డైరెక్టర్ సుప్రియ విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు.

బిల్ కలెక్టర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్‌రావు



విద్యుత్ సౌధలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న ఈశ్వర్‌రావు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల్లో బిల్ కలెక్టర్లకు పీస్ రేటు రద్దుచేసి కనీస వేతనం చెల్లించాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్‌రావు డిమాండ్ చేశారు. గృహజ్యోతితో ఉపాధి కోల్పోతున్న వారికి ఉపాధి కల్పించాలంటూ సోమాజిగూడ విద్యుత్ సౌధలో శుక్రవారం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో బిల్‌కలెక్టర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో 25 ఏళ్లుగా బిల్ కలెక్టర్ల వ్యవస్థ ఉందని, రెండు డిస్కంలలో 600 మంది పనిచేస్తున్నారన్నారు. గృహజ్యోతి పథకంతో 200 యూనిట్లకు జీరోబిల్ సిస్టంతో 80 శాతం మంది వినియోగదారులు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయిందని, దీంతో బిల్ కలెక్టర్లకు వచ్చే ఆదాయం తగ్గిపోయిందన్నారు. 25 ఏళ్లుగా పనిచేస్తున్న పీస్‌రేట్ ఉద్యోగులు ఉపాధి కోల్పోతున్నారని, నెలకు రూ.3 వేలు రావడం కూడా కష్టంగా మారిందన్నారు. ఉపాధి కోల్పోతున్న బిల్ కలెక్టర్లను ఎస్ఈ, ఈఆర్ఓ (ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీస్), డీఈ ఆఫీసుల్లో పనిచేయించుకోవాలని డిమాండ్ చేశారు. బిల్ కలెక్టర్ల సమస్యలపై ఇందిరాపార్కులో నిరాహారదీక్షలు చేయడంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ట్రాన్స్‌కో సీఎండీలకు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకెళ్లండి

- అధికారులను ఆదేశించిన నగర కమిషనర్ ఇలంబరిది



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఇలంబరిది

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నగరంలో మహిళా సాధికారిత సాధించేందుకు అధికారులు కృషి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరిది అధికారులను ఆదేశించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి ఎస్టేట్, అర్బన్ కమ్యూనిటీ విభాగం అడిషనల్ కమిషనర్లు, ప్రాజెక్టు అధికారులతో పాటు జోనల్ పీఓలు, అసిస్టెంట్ ఎస్టేట్ అధికారులతో శాఖల ప్రగతిపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వర్లను చేయాలనే లక్ష్యంతో ఉన్నందున నగరంలో అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్పించి వారికి బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేయాలన్నారు. ఆ ఆర్థిక సంవత్సరంలో 10,240 స్వయం సహాయక సంఘాలకు రూ.704.67 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటి వరకు 5,016 సంఘాలకు రూ.543.43 కోట్లు పంపిణీ చేసిన నేపథ్యంలో వచ్చే నెలవరకు లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు 7 వేల మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌లను నెలకొల్పేదిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రేటర్‌లో రూ.410 కోట్లతో 6 వేల వ్యక్తిగత, వెయ్యి గ్రూప్ ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటుకు జనవరి 20 నాటికి రుణాలు అందించాలన్నారు. ఇప్పటి వరకు 1,062 కొత్త గ్రూప్‌లను ఏర్పాటు చేసినట్లు అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి తెలిపారు.

జీహెచ్ఎంసీ ఆస్తులను కంప్యూటరైజ్ చేయాలి

గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న జీహెచ్ఎంసీ ఆస్తులను కంప్యూటరైజ్ చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఆస్తులకు సంబంధించి లీజు పూర్తయిన, కొనసాగుతున్న వివరాలను సేకరించి వారందరికీ నోటీసులు జారీచేయాలన్నారు. సమావేశంలో యూసీడీ ప్రాజెక్టు డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ పి.సురేష్‌కుమార్, 30 సర్కిళ్ల ప్రాజెక్టు ఆఫీసర్లు పాల్గొన్నారు.

సీనియర్ ప్రొఫెసర్ రేణుక సాగర్‌కు రతన్ టాటా అవార్డు



బి.రేణుకా సాగర్

అఫ్జల్‌గంజ్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): 26 సంవత్సరాలుగా బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో నిరంతరం సేవలందిస్తూ రాజబహదూర్ వెంకట్రామిరెడ్డి మహిళా కళాశాల పీజీ బ్లాక్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.రేణుక సాగర్‌కు రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డు-2024ను ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ పట్టా పొందారన్నారు. 1995 నుంచి కొన్ని వేల మంది విద్యార్థులకు బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో రాణించాలని కృషి చేస్తూ వారికి సలహాలు సూచనలు అందిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్నారన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా 86వ జయంతిని ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 28న బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో జరుగనున్న కార్యక్రమంలో రేణుక సాగర్‌కు ఈ అవార్డును అందజేస్తామన్నారు.



తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపనచేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, చిత్రంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మూసాపేట్ చైతన్య బస్తీలో తాగునీటి పైపులైన్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కలుషిత తాగునీటి సరఫరా వల్ల స్థానికులు పడుతున్న ఇబ్బందులను మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.35 లక్షలతో పనులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో అంబటి శ్రీను, జిల్లా గోపాల్, తుకారం, విష్ణు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై కేసు పెట్టడం దుర్మార్గం

సర్కారుపై బీఆర్‌ఎస్ నాయకుల విమర్శ

హైదర్‌నగర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధితో హైదరాబాద్ మహానగరాన్ని అగ్రగామిగా నిలిపిన మాజీ మంత్రి కేటీఆర్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. హైదరాబాద్ మహానగరంలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి ఏ ముఖ్యమంత్రి ఏర్పాటు చేయలేనటువంటి ఈ ఫార్ములా కార్ రేస్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చి తద్వారా ప్రభుత్వానికి రూ.700కోట్ల ఆదాయం చేకూర్చినందుకు కేటీఆర్‌పై కేసునమోదు చేశారా అని ప్రశ్నించారు.

అక్రమ కేసులకు భయపడం

రాయదుర్గం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శుక్రవారం ఆయన గచ్చిబౌలి డివిజన్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక అధికార పార్టీ అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. అక్రమ కేసులపై న్యాయపరంగా పోరాడుతామని, దమ్ముంటే కేటీఆర్ పెట్టిన కేసుపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు.

ఇది డైవర్షన్ పాలిటిక్స్

హైదర్‌నగర్, డిసెంబరు20(ఆంధ్రజ్యోతి): మాజీమంత్రిపై కేసులు నమోదు చేయడాన్ని మాజీ కార్పొరేటర్ రంగారావు ఖండించారు. అధికార పార్టీ ఎన్ని బెదిరింపులకు పాల్పడినా ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే రేవంత్ సర్కార్ ఈ విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.



సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహా బేగం

మా కాలనీ సమస్యలను పరిష్కరించండి

అల్లాపూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని శ్రీ వివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సభ్యులు శుక్రవారం కార్పొరేటర్ సబీహా బేగంను కలిశారు. తమ కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్‌తో విన్నవించుకున్నారు. గత కొన్నాళ్లుగా నీటి సరఫరా తగినంతగా లేదని, వెలగని విద్యుద్దీపాలు, స్తంభాల కొరత, రోడ్లపై సఫాయి సరిగ్గా లేదని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వివిధ శాఖలతో మాట్లాడిన కార్పొరేటర్ మొదట జలమండలి మేనేజర్‌ను సంప్రదించి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ వివేకానంద కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, వామనమూర్తి పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ ముఖ్య నాయకులతో సమావేశమైన తమ్మినేని ప్రవీణ్ కుమార్

వసూళ్లకు పాల్పడే వారిపై చర్యలు తప్పవు

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్‌కుమార్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని ఎవరైనా అక్రమ వసూళ్లు, దౌర్జన్యాలు, అరాచకాలకు పాల్పడితే అటువంటి వారిపై జీహెచ్‌ఎంసీ కార్యాలయం లేదా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయవచ్చని ఆ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈమేరకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో డివిజన్ ముఖ్యనాయకులతో సమావేశమయ్యారు. అక్రమ వసూళ్ల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు రావడమేకాదు.. ప్రజలు ఇబ్బందుల పడుతున్నారన్నారు. సెటిల్‌మెంట్స్ పేరుతో వసూళ్లకు పాల్పడితే పార్టీ పరంగా చర్యలు తీసుకోవడమే కాదు.. బాధితుల తరఫున మేము కూడా పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డి రంగస్వామి, మహిళా డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, ఉపాధ్యక్షులు పొడుగు అప్పారావు, సాయితేజ, సుధాకర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఒకరనుకొని మరొకరిని చితక బాదారు..

హైదర్‌నగర్, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): తన భార్యను వేధిస్తున్న ఓ వ్యక్తిని వెతుక్కుంటూ వచ్చి మరో వ్యక్తిపై దాడిచేసిన ఘటనలో ఓ యువకుడు గాయపడ్డాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ ధర్మారెడ్డి కాలనీలోని ఓ హాస్టల్‌లో కడపకు చెందిన గాలి వరప్రసాద్ అనే వ్యక్తి ఉంటున్నాడు. బుధవారం అర్ధరాత్రి ఓ యువతి, ముగ్గురు వ్యక్తులు ధర్మారెడ్డి కాలనీలోని హాస్టళ్లలో వెతుకుతూ గాలి వరప్రసాద్ ఉన్న హాస్టల్ వద్దకు వచ్చారు. ఇక్కడ వరప్రసాద్ ఎవరైనా ఉన్నారా అని హాస్టల్ నిర్వాహకులను ప్రశ్నించగా వారు గాలి వరప్రసాద్‌కు సమాచారం ఇచ్చి కిందకు పిలిచారు. వరప్రసాద్ బయటకు రాగానే ఆ ముగ్గురు అతడిపై పిడుగుద్దులు గుద్దుతూ బెల్ట్‌తో దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వారిని విచారించారు. దాడి చేసిన వ్యక్తులు వేరొక వరప్రసాద్ కోసం వచ్చి తప్పుగా గాలి వరప్రసాద్‌పై దాడిచేసినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదుమేరకు దాడిచేసిన అదిల్, పుష్ప, సుమంత్‌లుగా గుర్తించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



గాయపడిన గాలి వరప్రసాద్

ఇవేం బడులు!

- శిథిలమైన చందానగర్ ప్రాథమిక పాఠశాల భవనం
- నిరుపయోగంగా మారి మందుబాబులకు అడ్డాగా
- కొత్త భవనాన్ని నిర్మించాలని స్థానికుల డిమాండ్



శిథిలావస్థలో శాంతినగర్ ప్రాథమిక పాఠశాల



శిథిలావస్థకు చేరుకున్న శాంతినగర్ ప్రభుత్వ పాఠశాల భవనం

చందానగర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యాలయాలు జ్ఞాన సంపదకు నిలయాలు. ఉత్తమ సమాజానికి దిక్సూచిగా నిలుస్తోన్న విద్యాలయాలకు జబ్బేసింది. హైటెక్ సిటీకి కూతవేత దూరంలో ఉండే చందానగర్ సర్కిల్ శాంతినగర్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కోట్ల రూపాయల విలువచేసే ఈ స్థలం నిరుపయోగంగా మారి అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. ఒకప్పుడు విద్యార్థులతో కళకళలాడే ఈ పాఠశాల భవనం బోసిపోయింది. శాంతినగర్‌లో ఎక్కువగా పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారు. వారి పిల్లల విద్యాభ్యాసం కోసం గతంలో దాతల సహకారంతో చిన్నగదిని నిర్మించారు. అందులోనే పాఠశాల ఏర్పాటు చేసి తరగతులను నిర్వహించారు. 1990లో డీపీఈపీ పథకం ద్వారా అదనంగా నాలుగు గదులు నిర్మించి తరగతులను నిర్వహించారు. కొన్ని రోజులు అన్ని సౌకర్యాలతో కొనసాగగా, ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత హోదాల్లో స్థిరపడ్డారు. నాడు నాసిరకంతో భవనాన్ని నిర్మించడంతోనే నేడు ఆ భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో పాఠశాలను మరో ప్రాంతంలోని భవనంలోకి మార్చారు. సుమారు 400 గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ పాఠశాల భవనం నిరుపయోగంగా మారింది.



తరగతి గది

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా..

శిథిలావస్థకు చేరుకున్న ఈ పాఠశాల భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రాత్రివేళల్లో మందుబాబులు ఇక్కడ తిష్టవేసి మద్యపానం చేస్తున్నారు. కాలనీవాసులతో నిత్యం ఇక్కడ గొడవలు జరుగుతూనే ఉన్నాయి.

కోట్ల స్థలం నిరుపయోగం

గ్రేటర్ హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా భూములకు రెక్కలొచ్చాయి. ఈ ప్రాంతంలో గజానికి లక్షకు పైచిలుకు ధర ఉండడంతో పాఠశాల స్థలం కోట్ల ఖరీదు చేస్తోంది. ఒక పక్క ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలకు స్థలాలులేక అద్దె భవనాల్లోనే కార్యాలయాలను నడిపిస్తున్నారు. మరోవైపు విలువైన స్థలాన్ని ఉపయోగించకపోవడం అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి ఈ భవనం నిదర్శనంగా మారింది.

భవనాన్ని చూస్తే బాధేస్తోంది..



చిన్నప్పుడు ఈ పాఠశాలలోనే చదివాను. విద్యార్థులచే కళకళలాడే ఈ పాఠశాల నేడు శిథిలమవడం శోచనీయం. తిరిగి పాఠశాల భవనాన్ని నిర్మించారు.

\- రాజు, శాంతినగర్

కమ్యూనిటీహాల్‌ను నిర్మించాలి



శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని తొలగించి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలి. ఖరీదైన స్థలాన్ని కాపాడుతూ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇక్కడి స్థలంలో మంచి భవనాన్ని నిర్మిస్తే కాలనీవాసులకు ఉపయోగకరంగా ఉంటుంది.

\- కృష్ణ, శాంతినగర్

శేరిలింగంపల్లి అభివృద్ధికి రూ.1,606 కోట్లు

- సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): తనకు నియోజకవర్గ అభివృద్ధి మీద తప్పా మరే అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని, పైరవీల గురించి తానేప్పుడు ఏ ముఖ్యమంత్రి వద్దకు ఒక్క కాగితం కూడా తీసుకుపోలేదని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి రూ.1606 కోట్లు నిధులు కేటాయించారని, ఆయనకు నియోజకవర్గ ప్రజలు, తన తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని గాంధీ తెలిపారు.


- మల్టీ లెవెల్ ఫ్లై ఓవర్/గ్రేడ్ సపరేటర్స్ ఖాజాగూడ, ట్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్ మూడు జంక్షన్స్‌కు రూ.837 కోట్లు, రూ.39 కోట్లతో సీపీ సైబరాబాద్ కార్యాలయం నుంచి గచ్చిబౌలి జంక్షన్ వరకు 215 అడుగుల రోడ్డు విస్తీర్ణ పనులు.
- రూ.31కోట్లతో అంజయ్యనగర్ నుండి రాంకీటవర్స్ వరకు 150 అడుగుల వరకు రోడ్డు విస్తీర్ణ, అభివృద్ధి పనులు.
- రూ.45 కోట్లతో ఎన్‌హెచ్ 65నుండి అమీన్‌పూర్ వరకు 150 అడుగుల రోడ్డు విస్తీర్ణ, రూ.530 కోట్లతో మియాపూర్ చౌరస్తా నుండి ఆల్విన్‌కాలనీ చౌరస్తా వరకు ఆరులైన్ల బై డైరెక్షనల్ ఫ్లైఓవర్, లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వరకు మూడు లైన్ యూని డైరెక్షనల్ అండర్ పాస్ నిర్మాణ పనులు.
- 124 కోట్లతో శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్‌లో ఆర్‌ఓబీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా ప్రగతినగర్ నుండి జేఎన్‌టీ యూ వరకు, ఉషాముళ్లపూడి రోడ్డు విస్తీర్ణ, అభివృద్ధికోసం మరో రూ.1000 కోట్లు కేటాయించాలని సీఎంను కోరినట్లు ఆయన తెలిపారు.

శాంటా మారియా విద్యార్థులకు అంతర్జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న శాంటా మారియా విద్యార్థులు

గచ్చిబౌలి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలోని శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు మలేషియాలోని కౌలాలంపూర్‌లో నిర్వహించిన మొదటి ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ మోడల్ యునైటెడ్ నేషన్స్‌లో ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ హేమలత సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక మార్పిడి, ఆలోచనాత్మక సహకారం, చర్చలు, ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న సమస్యలను పరిష్కరించేదుకు తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై చర్చించారని చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులైన సుజయకు సీఓసీ నుంచి అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్, హర్నిధ్‌కు యూఏన్‌హెచ్‌ఆర్సీ నుంచి అవార్డు, అరిప్రాకు యునెస్కో నుంచి అవార్డు లభించినట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను అభినందించారు.



వాలీబాల్ ఆడుతున్న క్రీడా కారులు

రమ్యగ్రౌండ్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ భారత్ అబియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో మూడు రోజులపాటు నిర్వహించనున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను శుక్రవారం రాత్రి నిర్వాహకులు ప్రారంభించారు. మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజిపేయి శతజయంతి వేడుకలను పురస్కరించుకొని టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 30 టీమ్స్ ఆడతాయని, దీన్ని లాంఛనంగా స్వచ్ఛ భారత్ కమిటీ సభ్యులు శ్రీకర్‌రావు టాస్‌వేసి ప్రారంభించారు. ఈనెల 22న విజేతలకు ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేల చొప్పున నగదుతో పాటు ట్రోఫీలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అబియాన్ సభ్యులు గోపి, వినోద్, గురుప్రసాద్, రవి, సన్నీ, పవన్, చిన్నా, శ్రీనివాస్, రేవతి, శిరీష, సుధారవి తదితరులు పాల్గొన్నారు.



ట్రోఫీ ప్రదానం చేసిన గోపీచంద్

పాడెల్ సిరీస్ విజేత అదిత్-ఫెర్నాండస్ జోడీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఫైప్లే పాడెల్ సిరీస్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను అదిత్ పటేల్-జోహన్ ఫెర్నాండస్ జోడీ కైవసం చేసుకుంది. గచ్చిబౌలిలోని గోపీచంద్ అకాడమీలో జరిగిన ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా ప్లేయర్లు పాల్గొన్నారు. ఓపెన్ డబుల్స్ టైటిల్‌ను అదిల్-రిషి రెడ్డి ద్వయం గెలుపొందింది. జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ గురుకుల్ డైరెక్టర్ సుప్రియ విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు.

బిల్ కలెక్టర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్‌రావు



విద్యుత్ సౌధలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న ఈశ్వర్‌రావు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల్లో బిల్ కలెక్టర్లకు పీస్‌రేటు రద్దుచేసి కనీస వేతనం చెల్లించాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్‌రావు డిమాండ్ చేశారు. గృహజ్యోతితో ఉపాధి కోల్పోతున్న వారికి ఉపాధి కల్పించాలంటూ సోమాజిగూడ విద్యుత్ సౌధలో శుక్రవారం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో బిల్‌కలెక్టర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో 25 ఏళ్లుగా బిల్ కలెక్టర్ల వ్యవస్థ ఉందని, రెండు డిస్కంలలో 600 మంది పనిచేస్తున్నారన్నారు. గృహజ్యోతి పథకంతో 200 యూనిట్లకు జీరోబిల్ సిస్టంతో 80 శాతం మంది వినియోగదారులు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయిందని, దీంతో బిల్ కలెక్టర్లకు వచ్చే ఆదాయం తగ్గిపోయిందన్నారు. 25 ఏళ్లుగా పనిచేస్తున్న పీస్‌రేట్ ఉద్యోగులు ఉపాధి కోల్పోతున్నారని, నెల కు రూ.3 వేలు రావడం కూడా కష్టంగా మారిందన్నారు. ఉపాధి కోల్పోతున్న బిల్‌కలెక్టర్లను ఎస్ఈ, ఈఆర్ఓ (ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీస్), డీఈ ఆఫీసుల్లో పనిచేయించుకోవాలని డిమాండ్ చేశారు. బిల్‌కలెక్టర్ల సమస్యలపై ఇందిరాపార్కులో నిరాహారదీక్షలు చేయడంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ట్రాన్స్‌కో సీఎండీలకు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



గ్యార్వీషరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

ఘనంగా గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు

హైదర్‌నగర్, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): గ్యార్వీ పండుగను పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఈద్గాలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కూన సత్యంగౌడ్, ప్రసాద్, వాసు, నవీన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నవాజ్, సయ్యద్, రెహ్మాన్, సుల్తాన్, అబ్దుల్, కలీల్, షఫీ. సోయల్ పాల్గొన్నారు.

మాజీ భార్య, మరో ఇద్దరిపై పెట్రోల్ పోసి చంపిన కేసులో ఒకరికి మరణశిక్ష, మరొకరికి యావజ్జీవం

హిమాయత్‌నగర్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): నలుగురిపై పెట్రోల్ పోసి చంపిన కేసులో ఒక ముద్దాయికి మరణశిక్ష, మరో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టు అడిషనల్ సెషన్స్ జడ్జి వినోద్‌కుమార్ తీర్పు వెలువరించారు. 2022లో రాగుల సాయి అనే వ్యక్తి మాజీ భార్య అయిన రాగుల ఆర్తి అతని నుంచి విడాకులు తీసుకొని రాగుల సాయి స్నేహితుడైన నాగరాజును రెండో వివాహం చేసుకుంది. ఆర్తిని చెల్లిగా పిలవాలని తెలపడంతో ఇద్దరి మధ్య వాగ్వావాదం జరిగింది. మనసులో పెట్టుకున్న నాగుల సాయి అతడి స్నేహితుడు రాహుల్(26) ఇద్దరు కలిసి గర్భంతో ఉన్న ఆర్తిని, నాగరాజు, ఏడాది వయస్సున్న కొడుకు విష్ణుపైన పెట్రోల్ పోసి నిప్పటించారు. అప్పట్లో ఈ కేసు సంచలనంగా మారింది. నారాయణగూడ పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. త్వరగా పూర్తి చేసి చార్జిషీట్ ఫైల్ చేశారు. ఈ కేసును మొదటి ప్రాధాన్యత కేసుగా తీసుకున్న నాంపల్లి క్రిమినల్ కోర్టు జడ్జి వినోద్‌కుమార్ నిందితుడైన రాగుల సాయికి మరణశిక్ష, అతడి స్నేహితుడైన రాహుల్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.

ఆర్థిక నేరానికి పాల్పడిన ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పెట్టిన పెట్టుబడికి అధిక మొత్తంలో లాభాలను ఇస్తామని నమ్మించి మోసం చేసిన ఘటనలో ఇద్దరిని సైబరాబాద్ ఈఓడబ్ల్యు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. గాయత్రీ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపేరుతో కొండాపూర్‌కు చెందిన మాగులూరి చంద్రారెడ్డి, మాగులూరి అరుణ కలిసి తమ కంపెనీలో పెట్టుబడి పెడితే అధిక మొత్తంలో లాభాలు వస్తాయంటూ నమ్మించారు. సుమారు 9 మంది నుంచి రూ.3.1 కోట్లను వసూలు చేశారు. పెట్టుబడి గా వసూలు చేసిన డబ్బుతో గాయత్రీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ పేరుతో సంగారెడ్డి జిల్లా సదాశివపేట్‌లో ఓపెన్ ప్లాటను అభివృద్ధి చేస్తామని చెప్పారు. సుమారు 102 ఎకరాల్లో వెంచర్‌ను అభివృద్ధి చేస్తున్నామని, అందులో కొనుగోలు చేసిన వారికి లాభాలు వచ్చేలా చేయడంతో పాటు అధిక ధర చెల్లించి తామే ప్లాట్లను కొనుగోలు చేస్తామని నమ్మించారు. ఇలా వారిని నమ్మిన వారికి ఒప్పంద పత్రాలతో పాటు సేల్ డీడ్స్, పోస్ట్ డేటెడ్ చెక్స్, నగదు చెల్లించిన రసీదులను ఇచ్చారు.

పెట్టుబడి పెట్టిన కొంతమందికి 1600 గజాలను రూ.1.60 లక్షలకు విక్రయించారు. ఆ తర్వాత ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వకపోవడంతో బాధితుల్లో ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిజాంపేటకు చెందిన జొన్నాల శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ ఈఓడబ్ల్యు పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మోసానికి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేశామని, వారిపై సెక్షన్ 316(2), 318(4) బీఎన్‌ఎస్, సెక్షన్ 5 తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఫైనాన్సియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ -1999 ప్రకారం కేసు నమోదు చేశామని సైబరాబాద్ ఈఓడబ్ల్యు పోలీసులు తెలిపారు.

బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో ఇద్దరు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): బాలిక కిడ్నాప్, అత్యాచారం, హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులకు ప్రత్యేక న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆరాంఘర్ ప్రాంతానికి చెందిన షేక్ జాఫర్, షహ్రక్ నయీమ్ ఓ బాలికను అపహరించారు. ఆమెపై అత్యాచారం చేసి దాడి చేశారు. బాలిక ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కిడ్నాప్, అత్యాచారం హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణ చేసిన ఎల్బీనగర్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి పి.అంజనేయులు నిందితులకు జీవిత ఖైదుతో పాటు రూ.16 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

సీనియర్ ప్రొఫెసర్ రేణుక సాగర్‌కు రతన్ టాటా అవార్డు



బి.రేణుకా సాగర్

అఫ్జల్‌గంజ్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): 26 సంవత్సరాలుగా బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో నిరంతరం సేవలందిస్తూ రాజబహదూర్ వెంకట్రామిరెడ్డి మహిళా కళాశాల పీజీ బ్లాక్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.రేణుక సాగర్‌కు రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డు-2024ను ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ పట్టా పొందారన్నారు. 1995 నుంచి కొన్ని వేల మంది విద్యార్థులకు బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో రాణించాలని కృషి చేస్తూ వారికి సలహాలు సూచనలు అందిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్నారన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా 86వ జయంతిని ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 28న బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో జరుగనున్న కార్యక్రమంలో రేణుక సాగర్‌కు ఈ అవార్డును అందజేస్తామన్నారు.



తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపనచేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, చిత్రంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మూసాపేట్ చైతన్య బస్తీలో తాగునీటి పైపులైన్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కలుషిత తాగునీటి సరఫరా వల్ల స్థానికులు పడుతున్న ఇబ్బందులను మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.35 లక్షలతో పనులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో అంబటి శ్రీను, జిల్లా గోపాల్, తుకారం, విష్ణు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై కేసు పెట్టడం దుర్మార్గం

సర్కారుపై బీఆర్‌ఎస్ నాయకుల విమర్శ

హైదర్‌నగర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధితో హైదరాబాద్ మహానగరాన్ని అగ్రగామిగా నిలిపిన మాజీ మంత్రి కేటీఆర్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. హైదరాబాద్ మహానగరంలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి ఏ ముఖ్యమంత్రి ఏర్పాటు చేయలేనటువంటి ఈ ఫార్ములా కార్ రేస్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చి తద్వారా ప్రభుత్వానికి రూ.700కోట్ల ఆదాయం చేకూర్చినందుకు కేటీఆర్‌పై కేసునమోదు చేశారా అని ప్రశ్నించారు.

అక్రమ కేసులకు భయపడం

రాయదుర్గం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శుక్రవారం ఆయన గచ్చిబౌలి డివిజన్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక అధికార పార్టీ అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. అక్రమ కేసులపై న్యాయపరంగా పోరాడుతామని, దమ్ముంటే కేటీఆర్ పెట్టిన కేసుపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు.

ఇది డైవర్షన్ పాలిటిక్స్

హైదర్‌నగర్, డిసెంబరు20(ఆంధ్రజ్యోతి): మాజీమంత్రిపై కేసులు నమోదు చేయడాన్ని మాజీ కార్పొరేటర్ రంగారావు ఖండించారు. అధికార పార్టీ ఎన్ని బెదిరింపులకు పాల్పడినా ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే రేవంత్ సర్కార్ ఈ విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.



సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహా బేగం

మా కాలనీ సమస్యలను పరిష్కరించండి

అల్లాపూర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని శ్రీ వివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సభ్యులు శుక్రవారం కార్పొరేటర్ సబీహా బేగంను కలిశారు. తమ కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్‌తో విన్నవించుకు న్నారు. గత కొన్నాళ్లుగా నీటి సరఫరా తగినంతగా లేదని, వెలగని విద్యుద్దీపాలు, స్తంభాల కొరత, రోడ్లపై సఫాయి సరిగ్గా లేదని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వివిధ శాఖలతో మాట్లాడిన కార్పొరేటర్ మొదట జలమండలి మేనేజర్‌ను సంప్రదించి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ వివేకానంద కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాస రావు, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, వామనమూర్తి పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ.. నిందితుడి అరెస్ట్

జీడిమెట్ల, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు తన బంధువుల ఇంట్లో రూ.7లక్షల విలువ చేసే 12.7 తులాల బంగారు నగలు దొంగిలించాడు. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం బాలానగర్ ఏసీపీ జి.హన్మంతరావు కేసు వివరాలను వెల్లడించారు. వరంగల్ జిల్లా జనగాంకు చెందిన జంగం పరమేష్ ఆల్విన్‌కాలనీ సమీపంలోని వెస్ట్ సాయినగర్‌లో ఉంటున్నాడు. తన నానమ్మ సంవత్సరీకం ఉండటంతో ఈనెల 15న ఇంటికి తాళంవేసి కుటుంబసమేతంగా సొంత గ్రామానికి వెళ్లారు. కార్యక్రమం పూర్తి చేసుకుని తిరిగి 18న ఇంటికి వచ్చారు. కిటికీ తొలగించి ఉండటంతో అనుమానం వచ్చిన పరమేష్ ఇంటి తలుపులు తీసి లోపలికి వెళ్లాడు. బీరువాలోని బంగారు నగలు కనిపించకపోవడంతో జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న సీఐ కె.నర్సింహ, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య విచారణ చేయగా గతంలో మేడిపల్లి, చార్మినార్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో మూడు దొంగతనాలకు పాల్పడి జైలు జీవితం గడిపి జగద్గిరిగుట్టలో ఉంటున్న వారి సమీప బంధువు నడగొట్టి భరత్(23) దొంగతనానికి పాల్పడినట్టు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు.



కేసు వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ హన్మంతరావు

ఒకరనుకొని మరొకరిని చితక బాదారు..

హైదర్‌నగర్, డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి): తన భార్యను వేధిస్తున్న ఓ వ్యక్తిని వెతుక్కుంటూ వచ్చి మరో వ్యక్తిపై దాడిచేసిన ఘటనలో ఓ యువకుడు గాయపడ్డాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ ధర్మారెడ్డి కాలనీలోని ఓ హాస్టల్‌లో కడపకు చెందిన గాలి వరప్రసాద్ అనే వ్యక్తి ఉంటున్నాడు. బుధవారం అర్ధరాత్రి ఓ యువ తి, ముగ్గురు వ్యక్తులు ధర్మారెడ్డి కాలనీలోని హాస్టళ్లలో వెతుకుతూ గాలి వరప్రసాద్ ఉన్న హాస్టల్ వద్దకు వచ్చారు. ఇక్కడ వరప్రసాద్ ఎవరైనా ఉన్నారా అని హాస్టల్ నిర్వాహకులను ప్రశ్నించగా వారు గాలి వరప్రసాద్‌కు సమాచారం ఇచ్చి కిందకు పిలిచారు. వరప్రసాద్ బయటకు రాగానే ఆ ముగ్గురు అతడిపై పిడుగుద్దులు గుద్దుతూ బెల్ట్‌తో దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వారిని విచారించారు. దాడి చేసిన వ్యక్తులు వేరొక వరప్రసాద్ కోసం వచ్చి తప్పుగా గాలి వరప్రసాద్‌పై దాడిచేసినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదుమేరకు దాడిచేసిన అదిల్, పుష్ప, సుమంత్‌లుగా గుర్తించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



గాయపడిన గాలి వరప్రసాద్

అనుమానాస్పదస్థితిలో యువకుడు..

గాజులరామారం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సూరారం వెంకట్‌రామ్‌నగర్‌లోని ప్రైవేట్ హాస్టల్‌లో యువకుడు(36) గురువారం వచ్చి హాస్టల్‌లో ఉంటానని, రాత్రి భోజనం చేసి నిద్రపోయాడు. నిద్రలోనే మృతి చెందాడు. వసతి గృహం యాజమాన్యం సూరారం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతడి వద్ద వెతకగా డ్రైవింగ్ లైసెన్స్ దొరికింది. ఈ లైసెన్స్‌పై లింగయ్య, గాజులరామారం, సంజయ్ గాంధీనగర్ అని ఉంది. తెలిసిన వారిని అడిగినా సమాచారం తెలియకపోవడంతో పోలీసులు గుర్తుతెలియన వ్యక్తిగా కేసు నమోదు చేసుకొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

అదనపు అంతస్తులు సీజ్..

వారానికే యథాతథంగా పనులు

- పూర్తి అవుతున్న భవనాలు
- పట్టించుకోని అధికారులు

గాజులరామారం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం కాలనీలో అక్రమ అంతస్తులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ముఖ్యంగా మహాదేవపురం, డీ-బ్లాక్, సీ-బ్లాక్‌లో ఇష్టారాజ్యంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. ఈ విషయంపై పలు పత్రికల్లో వార్తా కథనాలు రావడం, స్థానికులు నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు హడావిడిగా సిబ్బందితో అదనపు అంతస్తుల వద్దకు వెళ్లి భనాలను సీజ్ చేస్తున్నట్లు, భవనానికి పట్టీలు కట్టి, ముందు బోర్డును ఏర్పాటు చేశారు. సీజ్ చేసి రెండు వారాలు కాకముందే ఆ బోర్డును తీసివేసి భవన నిర్మాణ యజమానులు భవనాలకు సున్నాలు వేసి, రంగులను అద్దుతున్నారు. 'భవనాలను సీజ్ చేస్తే ఏమవుతుంది. ఎంతో కొంత అధికారులతో మాట్లాడుకొని, మళ్లీ అదనపు అంతస్తులు నిర్మిస్తాం' అని ఓ భవన నిర్మాణ యజమాని బాహాటంగానే చెప్పడం గమనార్హం.



మహాదేవపురంలో సీజ్ చేసిన భవనానికి సున్నాలు వేసిన భవనం



మహాదేవపురం చౌరస్తాలో సీజ్ చేసిన భవనంలో జరుగుతున్న పనులు

కేసులుపెడతాం అన్నారు..

అదనపు అంతస్తులు నిర్మించేవారిపై చట్టపరంగా కేసులను నమోదు చేస్తామని సర్కిల్ డీసీ మల్లారెడ్డి తెలిపినా ఇప్పటి వరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా వెశుస్తున్న అదనపు అంస్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలి



మాట్లాడుతున్న జేమ్స్



అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

షాపూర్‌నగర్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం సూరారం అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ భవనంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆల్‌ఇండియా రాష్ట్ర దళిత సేనా అధ్యక్షుడు డాక్టర్ ఏ. జేమ్స్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అంబేద్కర్‌ను అవమానపరిచే వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మద్దెల సత్యన్నారాయణ, అంజన్న, శంకర్, జీజే. రత్నం, శ్రావణ్ కుమార్, యాదగిరి, ఎంపీ బిక్షపతి, ప్రశాంత్, దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో డాక్టర్ బీఆర్. అబేడ్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కొంపెల్లి మున్సిపాల్టీలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బి. లింగస్వామి మాట్లాడుతూ డాక్టర్ అంబేడ్కర్‌ను అవమాన పరిచేవిధంగా కేంద్ర మంత్రి మాట్లాడడం అత్యంత విచారకరం అన్నారు. వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యం, లక్ష్మయ్య, శ్రీను, దుర్గేష్, రాజు, స్వామి, పరుసురాములు, యాదగిరి, అమృత, వసంత బాలమణి పాల్గొన్నారు.

కొంపల్లిలో..

దుండిగల్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని సీఐటీయూ దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం గండి మైసమ్మ చౌరస్తా, కొంపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా రాజీనామా చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా పార్లమెంట్‌లో హోంమంత్రి మాట్లాడడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యం, లక్ష్మయ్య, శ్రీను, దుర్గేష్, రాజు, స్వామి, పరశురాములు, యాదగిరి, అమృత, బాలమణి, వసంత, యాదమ్మ, శాంతి, ఎల్లమ్మ, స్వరూప, లలిత ఉన్నారు.

ఇంధన పొదుపు.. ప్రగతికి మలుపు

దుండిగల్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): తెలంగాణ పునరుద్ధరనీయ ఇందన వనరుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మేడ్చల్ జిల్లా ప్రధాన కూడళ్లు, కాలనీల్లో ఉద్యోగులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సహజ ఇందన వనరులు, సౌర, పవన శక్తి ఉపయోగించడం, సహజ వనరులైన బొగ్గు, గ్యాస్, పెట్రోల్ భావితరాల కొరకు కాపాడుకోగలుగుతామని ఈ అవగాహన కార్యక్రమంలో నినాదాలు చేశారు. పెట్రోల్, డీజిల్ వాహనాలను ఉపయోగించడం వలన వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఎలక్ట్రిక్ వాహనాలు ఉపయోగించి తరగని ఇందన వనరులు వాడుకోవాలని, పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ అవగాహన ర్యాలీలో టీజీ రెడ్‌కో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేనేజర్ పవన్ చందూ, నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్-3 కాలనీవాసులు, అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసర్ ఓం ప్రకాష్ పాల్గొన్నారు.



ఇందన పొదుపు అవగాహన కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నిజాంపేట్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్‌లో సత్యం హైట్స్ ఎదురుగా 'ప్రమాదాల మధ్యం ప్రయాణం' అనే శీర్షిక ఈ నెల 17న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించిన కార్పొరేషన్ అధికారులు రాజీవ్‌గాంధీనగర్ రోడ్డులో పూర్తి స్థాయి సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాజీవ్‌గాంధీనగర్‌లో రెండు వైపులా ఉన్న రహదారికి ఏర్పడిన గుంతల విషయంపై కమిషనర్ మహ్మద్ సాబేర్ అలీ మున్సిపల్ అధికారులతో సమావేశమై పూర్తి స్థాయి సీసీ రోడ్డులకు శ్రీకారం చుట్టారు. ఈసీసీ రోడ్డు నుంచి రాకపోకలు సాగిస్తున్న వాహనదారులకు, స్థానికులకు ఇబ్బందులు తప్పుతాయని, ప్రస్తుతం ఒక వైపు వేస్తున్న రహదారి పనులు పూర్తి కాగానే, రెండో వైపు కూడా నిర్మిస్తామని కమిషనర్ తెలిపారు.



ఒక వైపు కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు

ఎనిమిటీస్ స్థలాన్ని కాపాడాలి

- కమిషనర్‌కు బీజేపీ నాయకుల ఫిర్యాదు

దుండిగల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామ శివారులోని లహరీ పార్కు వెంచర్‌లో 2314 గజాల ఎనిమిటీస్ స్థలాన్ని అడ్డదారిలో అమ్ముకొని, అక్రమ నిర్మాణాలు చేపడుతున్న స్థలాన్ని కాపాడి, అమ్మకందారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్, బౌరంపేట్ బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు శుక్రవారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. వెంచర్ వేసిన నిర్వాహకులే ఎనిమిటీస్ స్థలాన్ని అమ్ముకొని, అసోసియేషన్‌కు సంబంధం లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరారు. అదే విధంగా ఇదే కాలనీలో పూర్తి స్థాయి పార్కు స్థలాలను కూడా పరిరక్షించి, ప్రజావసరాలకు ఉపయోగ పడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్‌కు విన్నవించుకున్నారు.



దుండిగల్ కమిషనర్ సత్యనారాయణకు వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన బీజేపీ నాయకులు



కూల్చివేసిన సంపును పరిశీలిస్తున్న శ్రీశైలంగౌడ్

ప్రజల ఆస్తులను పరిరక్షించాలి : కూన

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆస్తులను కూల్చివేసిన వారిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కొంపల్లి కమిషనర్ శ్రీహరికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ సూచించారు. శుక్రవారం ఆయన కొంపల్లి పురపాలక సంఘంలోని ప్రభుత్వ పాఠశాల పక్కనే 2017లో నిర్మించిన సంపులను, జిమ్‌ను తొలగించిన ప్రాంతాన్ని స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ ఆస్థిని ఎలాంటి సమాచారాలు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేసిన కాంట్రాక్టర్‌పై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, నాగమణి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గోపాల్, పూర్ణచంద్రారావు, అశోక్‌రెడ్డి, దశరథ్, అంజనేయులు, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వావిళాల అనీల

జాతీయ విద్యుత్ సహజ వనరుల పరిరక్షణ వారోత్సవాలు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): పునఃరుద్ధరణీయ ఇంధన వనరుల ఆధారిత విద్యుత్‌తోనే భవిష్యత్‌లో పరిశ్రమలు మనుగడ సాగిస్తాయని తెలంగాణ రెడ్ కో వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వావిళాల అనీల అన్నారు. శుక్రవారం రంగారెడ్డినగర్ డివిజన్, గాంధీనగర్ పారిశ్రామిక వాడలోని ఐలా కార్యాలయంలో జాతీయ విద్యుత్ సహజ వనరుల పరిరక్షణ వారోత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్ కో జనరల్ మేనేజర్ వరప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ రమణ, డిప్యూటీ డైరెక్టర్ పీఆర్ రాజ్‌కమల్, ప్రాజెక్టు డైరెక్టర్ రాధిక, ఐలా చైర్మన్ పీవీ రాజాం, ఆర్.శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, గాంధీనగర్ పారిశ్రామిక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.స్వామిగౌడ్, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

లీకేజీలను అరికట్టడంలో అధికారులు విఫలం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తాగునీరు నేలపాలు అవుతున్నా అధికారులకు కనువిప్పు కలగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని తాగునీరు వాల్వ్ విప్పే ప్రాంతంలో నిత్యం ఎక్కడో ఒక చోట లీక్ అవడం జరుగుతుంది. గోదారి హోమ్స్ కమాన్ సమీపంలోని వాల్‌లో నుంచి తాగునీరు వచ్చినప్పుడల్లా రహదారిపై పారుతుందని వ్యాపారులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాల్వ్‌పై దృష్టిపెట్టాలని స్థానికులు కోరుతున్నారు.



వాల్వ్‌లో నుంచి లీక్ అవుతున్న నీరు



సిబ్బందితో గుంతలను పూడ్చుకుంటున్న కాలనీవాసులు

రోడ్డుకు మరమ్మతులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డినగర్ శివాలయం సమీపంలో రోడ్డు గుంతలమయంగా మారిందని అధికారులు గుంతలకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో కాలనీ అసోసియేషన్ సభ్యులు సొంత డబ్బులు వేసుకొని గుంతలను పూడ్చుకున్నారు. ఈ కాలనీ నుంచి నిత్యం బ్యాంక్‌కాలనీ, వెంకటేశ్వరకాలనీ, రింగ్‌రోడ్డు తదితర కాలనీలకు ఉన్న ఈ లింకు రోడ్డును బాగుచేయాలని కోరినా చేయకపోవడంతో అధికారులకు కనువిప్పు కావాలని స్వయంగా కాలనీవాసులమే గుంతలను పూడ్చుకుంటున్నామని కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు చర్యలు తీసుకునేలా సూచనలు, సలహాలు చేయాలని కోరారు.

నగరంలో కొత్తగా రెండు రైయన్ ఇంటర్‌నేషనల్ స్కూల్స్

వచ్చే విద్యా వార్షిక సంవత్సరం నుంచి అడ్మిషన్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబర్ 20 (ఆంధ్రజ్యోతి): రైయన్ ఇంటర్‌నేషన్ స్కూల్స్ హైదరాబాద్ నగరంలో కొత్తగా విద్యా సంస్థలను ప్రారంభించనుంది. దేశ వ్యాప్తంగా పేరొందిన ఈ విద్యా సంస్థ వచ్చే విద్యా సంవత్సరమైన ఏప్రిల్ 2025 నుంచి రెండు ప్రాంతాల్లో విద్యా సంస్థలను ఏర్పాటు చేయనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. నగర శివారులో ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్ నంబర్ 5 సమీపంలో కొంపల్లి, గండి మైసమ్మ ప్రాంతాల్లో సుమారు 2.4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విద్యా సంస్థలను నెలకొల్పుతున్నట్లు ప్రకటించింది. అత్యాధునిక మౌలిక వసతులతో ఏర్పాటు చేస్తున్న పాఠశాలల్లో మోంటిసోరి 1 నుంచి గ్రేడ్ 12 తరగతుల నిర్వహణ ఉంటుందని,దశల వారిగా మరింతగా విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని రైయన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గ్రేస్ పింటో తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రతి క్యాంపస్‌లో 2200 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తామని, అదేవిధంగా ప్రతి 12 మంది విద్యార్థులకు 1 టీచర్ చొప్పున అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

మద్యం మత్తులో నాలాలోపడి యువకుడి మృతి

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 20(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో నాలాలో పడి యువకుడు మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల జయరాంనగర్‌కు చెందిన దుర్గప్ప కుమారుడు కుమ్మరి రాజు(27) గ్యాస్ కంపెనీలో రోజు వారి కూలీ. వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తుంటాడు. ఈనెల 19న రాత్రి ఇంట్లోంచి 10 గంటలకు బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఎప్పటి మాదిరిగానే ఆలస్యంగా వస్తాడనుకొని కుటుంబసభ్యులు గమనించలేదు. శుక్రవారం మధ్యాహ్నం కుత్బుల్లాపూర్ నుంచి సుచిత్రకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న లిక్కర్‌మార్టు సమీపంలోని చిన్న కాలువలో పడి ఉండడాన్ని స్థానికులు గమనించి మృతుడి సోదరుడు సంతోష్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో కుటుంబసభ్యులు నాలావద్దకు వచ్చి చూడగా రాజు మృతి చెంది ఉన్నాడు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. రాజు కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు.



మృతుడు రాజు (ఫైల్)